## ‘భూ భారతి ’తో రైతులకు విస్తృత ప్రయోజనాలు

మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట


సోమవారం | 28 ఏప్రిల్, 2025 | పేజీలు : 08

20 రోజులు అయినా
## కాంట చేయని ధాన్యం



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గత 20 రోజులుగా రైతులు వరి కోతలు కోసి దాన్యాన్ని ఐకెపి సోసైటీ సెంటర్లకు తరలించి ఆరబెట్టుకొని కుప్పలు చేసి రాశులు చేసి తూకం వెయ్యడం కొరకు ఎదురుచూస్తున్నారు. అసలే అధిక ఎండలు అప్పటికప్పుడే వాతావరణంలో మార్పులు వచ్చి మబ్బులు గాలి దుమారం తో వాతావరణం లో అనేక రకాల మార్పులతో రైతు సత మతమవుతున్నాడు. ఎండిన ధాన్యం వర్షానికి తడిసే అవకాశం ఉందని కాంట పెట్టడం ప్రారంభిస్తే ఇప్పటివరకు సగం సెంటర్లు ఖాళీ అయ్యేవని కాంట ఏర్పాటు చేయకపోవడం వాతావరణంలో మార్పులు రావడం ఎప్పుడు ఏమి జరుగుతుందో అని రైతన్నలు ఆగమవుతున్నారు. ఎండిన వడ్లు ఎప్పటికప్పుడు సెంటర్లో నుండి తరలిస్తే రైతులు కోతలు కోసే వడ్లు సెంటర్లలో చేరుకునేవని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా జిల్లా యంత్రాంగం తొందరగా ఎండిన ధాన్యాన్ని కాంటలు చేసి తరలించాలని వేడుకుంటున్నారు. అదే విధంగా కోసిన వడ్లు ఎక్కడ పోయాలి అని రైతులు తెలవక ఆగమాగం అవుతున్నారు. ఒకవేళ కొయ్యకపోతే వర్షాభావ పరిస్థితుల వల్ల మళ్ళీ వారం రోజులు ఆగవాల్సి ఉంటుందని ఒకవేళ కోస్తే కోసిన వడ్లను ఎక్కడ తరలించాలని రైతులకు దిక్కుతో స్థితిలో ఉన్నారు. ఇకనైనా వడ్ల కొనుగోలు నిర్వాహకులు ప్రభుత్వం యంత్రాంగం తక్షణమే ఎండిన వడ్లను కాంట చేసి తరలించాలని వేడుకుంటున్నారు.

## మోసపు హామీలతో దగా చేశారు



ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : తెలంగాణకు నెంబర్‌వన్ విలన్ కాంగ్రెస్‌పార్టీయేనని బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆదివారం వజ్రోత్సవ సభలో కెసిఆర్ ప్రసంగించారు. నాడు బలవంతంగా తెలంగాణను ఆంధ్రాలో నెహ్రూ కలిపాడని, 1969లో తెలంగాణ కోసం పోరాడిన 400 మందిని నాటి ప్రధాని ఇందిరాగాంధీ కాల్చి చంపిందని, మలి దశ ఉద్యమంలో బిఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకొని తెలంగాణ ఇస్తామని 14 ఏండ్లు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. రాష్ట్ర సాధన కోసం తాను ఒక్కడిగా బయలుదేరి ఆనాడు తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి, 25 ఏళ్ల క్రితం ఏప్రిల్ 27, 2001 ఎగిరినటువంటి జెండా ఈ గులాబీ జెండా అని అన్నారు.

## ఏజెన్సీలో గ్రావెల్ మాఫియా

పట్టించుకోని అధికారులు

గత్తేదారుల ఇష్టారాజ్యం



**ప్రజాపక్షం/వాజేడు:**ములుగు జిల్లా వాజేడు మండలం గ్రామ శివారులో రాత్రి పగలు తేడా లేకుండా గ్రావెల్ మాఫియా యదేచ్చగా రెచ్చిపోతున్నారు. ఏజెన్సీలో పేసా, 1/70 చట్టాలను తుంగలో తొక్కుతూ, మైనింగ్ శాఖ ,రెవెన్యూ అధికారులు అక్రమ అనుమతులు ఇస్తూ, ఏజెన్సీలోని సహజ సంపద గ్రావెల్ (మొరం) ను అక్రమార్కులు కొండలను పిండి చేస్తున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని, ఏజెన్సీ సంపద ను కొల్లగొడుతూ గుత్తేదారులకు తాకట్టు పెడుతూ వారి జే బులు నింపుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇ సుక తవ్వేందుకు గోదావరిలో కిలోమీటర్ మేరా రహదారి ని ర్మిస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణ లు వెల్లువత్తుతున్నాయి. ఏజెన్సీ చట్టాలను పట్టించుకోకుండా ద ర్జాగా అక్రమార్కులు భారీ యంత్రాలతో గ్రావెల్ తరలించి సొమ్ము చే సుకుంటున్నారు. మండలం లోని అక్రమ మైనింగ్ ను అడ్డుకోవాల్సిన రె వెన్యూ శాఖ అధికారులు కళ్ళు లేని కబోదిలా చూస్తున్నారు. మైనింగ్ శాఖ నుండి అనుమతులు వచ్చాయనే పేరుతో తమకేమీ సంబంధం లేదని, గుత్తేదారు లు అక్రమ మైనింగ్ కి పాల్పడుతున్నారు. అక్రమార్కులు గ్రావెల్ తరలిస్తుంటే అధికారులు తమకేమీ సంబంధం లేదని, వ్యవహరిస్తున్నారు. వీరి తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏజెన్సీలో అక్రమ అనుమతులు ఇస్తూ గుత్తేదరుకి రెవిన్యూ, మైనింగ్ అధికారులు కొమ్ముకాస్తూ, అక్రమానికి పాల్పడుతున్నారని ఆరోపణలు వినపడుతున్నయి. గ్రామాలలో సామాన్యులు ఒక ట్రాక్టర్ గ్రావెల్ తరలిస్తేనే పట్టించుకునే రెవిన్యూ అధికారులు వేలాది టిప్పర్ల ద్వారా తరలిస్తుంటే అధికారులు నోరు మెదపకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటి అనేది ప్రజల్లో ప్రశ్నగా మారింది. ఏజెన్సీ చట్టాలు అమలు చేయాల్సిన, రెవిన్యూ అధికారులు చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలు యదేచ్చగా జరుగుతుంటే అధికారులు మాత్రం చూసి చున్నట్టు వివరిస్తున్నారు. ఇసుక క్వారీ రహదారికి టిప్పర్ల ద్వారా గ్రావెల్ తరలిస్తున్నారని సమాచారం తెలుసుకొన్నా పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్, రెవిన్యూ ఆర్ఐ సమ్మయ్య సంఘటనా స్థలానికి చేరుకొని, అక్రమ గ్రావెల్ తవ్వకాలని నిలిపివేసి జెసిబి, టిప్పర్లను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఇకనైనా మండలంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలను అధికారులు నిలుపుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కార్మికుల త్యాగానికి
## నిదర్శనం ‘మేడే’



వివరాలు మెయిన్‌లో...

కార్మిక దినోత్సవ మేడే ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు గుంపల్లి మునీశ్వర్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రం సిపిఐఆఫీస్ ఎదురుగా ఏఐటియుసి మండల నాయకులు ఎదర బోయిన సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు గుంపల్లి మునీశ్వర్ హాజరై మేడే పోస్టర్ ఆవిష్కరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ లోని సెయింట్ జోసెఫ్ బాలికల ఉన్నత పాఠశాల (తోటబడి)లో 199899 మా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 25 వసంతాలు పూర్తి చేసుకున్నందున ఆదివారం ఆత్మీయ సమ్మేళనం, రజితోత్సవం నిర్వహించుకు న్నారు ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలలో ఉన్న వారంతా హాజరై,ఒకరినొకరు ఆప్యాయంగా పలక రించుకున్నారు, ఈ సందర్భంగా వారు ఉపాధ్యా యులను సత్కరించుకున్నారు, ఈ కార్యక్రమంలో టి శ్వేత,ఎం సుజాత,ఏ శిరిజ, డా. కె. సంధ్య, బి హైమావతి మొదలగు వారు పాల్గొని విజయ వంతం చేశారని వారు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఝాన్సిరెడ్డి పరామర్శ

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన చిన్న ఎల్లయ్య ప్రమాదవశాత్తు మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదే హంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిర గాని కుమారస్వామి, నాయకులు బైరు భార్గవ్, యాకాంతరావు, భాస్కర్, గ్రామ కమిటి అధ్య క్షుడు దండయ్య, నర్సయ్య, తదితరులున్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి పడి వ్యక్తి మృతిచెందినట్లు ఎస్ఐ ఎస్‌కె హమీద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామం హనుమాన్‌పేట్‌లో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగిందన్నారు. రాజపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన మృతుడు బోడపల్లి వెంకటయ్య (47) చేర్యాల వైపు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా హనుమాన్‌పేట క్రాస్ సమీపంలోకి చేరుకునేసరికి అతని బైక్ జారి గుంతలో పడి తీవ్రగాయాల పాలయ్యాడన్నారు. అతన్ని వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తర లించగా చికిత్స పొందుతూ శనివారం సాయ ంత్రం మృతిచెందాడన్నారు. కేసు నమోదుచేసు కుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హమీద్ తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామంలో పిట్టల నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయ కులు, సామాజిక వేత్త జంగిటి విద్యానాథ్ దృష్టికి తీసుకెళ్లగానే స్పందించిన ఆయన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం చెప్పి అంత్యక్రియలకు రూ.5వేలను అంద జేశారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు, తదిత రులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా రాజ్యాంగ రక్షణ సదస్సు



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతి- నిధి: కులమతాలకు అతీతంగా మహ బూబాబాద్ జిలా కేంద్రంలో ఈనెల 29న వి‌ఆర్ఎన్ గార్డెన్‌లో రాజ్యాంగ రక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గుండ్లకుంట కాల నీలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ ఉద్యమకారులు, జాతీయ మాలమహానాడు ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో ముఖ్య అతిథిగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హాజర వుతారని, ఆయనకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. దేశంలో రాజ్యాంగం ప్రమా దంలో ఉందని, మనువాదాన్ని తీసుకువర్చి రాజ్యాం గాన్ని రద్దు చేయాలని చూస్తున్నారని అన్నారు.రాజ్యాంగం ఉంటేనే మన హక్కులు ఉంటా యని అటువంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగంపైన జరిగే దాడిని అరికట్టేందుకు అందరూ ఏకం కావడానికే కులమతా లకు అతీతంగా ఈ రాజ్యాంగ పరిరక్షణ సదస్సును ఏర్పాటుచేసినట్లు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు హాజరై ఈ సదస్సును విజయవంతం చేయాలని పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య, మాలమహానాడు రాష్ట్ర నాయకులు తవ్వ జయపాల్, నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## ప్రతి నెలా అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయం

### ప్రముఖ వైద్యులు డాక్టర్ ధర్మపురి అగస్త్య



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : పేద ప్రజల ఆకలి తీర్చాలనే సదుద్దేశ్యంతో ప్రతి నెల అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయమని ప్రముఖ శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ ధర్మపురి అగస్త్య అన్నారు. శ్రీ భద్రకాళి వీరభద్ర సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని కూడలిలో నిర్వహించగా డాక్టర్ అగస్త్య ప్రారంభించి మాట్లాడారు. ప్రతి నెల అమావాస్య రోజు అందించే అన్న ప్రసాద వితరణ పేద ప్రజల ఆకలి తీర్చడానికి ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని అభి ప్రాయ పడ్డారు. 20 మందితో ప్రారంభమైన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం సభ్యులను పెంచుకుంటూ ముందుకు సాగడం సంతోషదాయకమని,ఈ సేవా సమి తిలో సభ్యునిగా అవకాశం కల్పించినందుకు నిర్వాహకు లకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. సేవా సమితి ముఖ్య నిర్వాహకులు పిన్నా శివకుమార్ మాట్లా డుతూ సభ్యుల సంఖ్య పెరిగిన దృష్ట్యా అన్న ప్రసాద వితరణ ఎక్కువమందికి అందించే అవకాశం కలిగిం దని,సహకరిస్తున్న సభ్యులకు ధన్యవాదాలన్నారు. కార్య క్రమంలో సేవ సమితి నిర్వాహక సభ్యులు, కరీంనగర్ జిల్లా పౌర సంబంధాల అధికారి జి లక్ష్మణ్ కుమార్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వరంగల్ జిల్లా అధికారి ఎస్ శ్రీధర్,ప్రభుత్వ ఉపాధ్యాయులు కె నర్సింహారెడ్డి,ఉల్లెం గుల మహేష్,డాక్టర్ పాడిచెట్టి విష్ణువర్ధన్,చొల్లేటి శ్రీధర్, దిలీప్,ధనుంజయ్,ప్రభాకర్ పాములపర్తి కేశవ్ కుమార్, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల దీక్షా దినం"మేడే "




ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం అని, కార్మిక వర్గ విజ యానికి చిహ్నం అని, కార్మిక వర్గ ప్రతిఘటన వల్లేనే ఎనిమిది గంటల పని దినం చట్టం చేయబడిందని సిఐ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వివిఎస్ రావు అన్నారు ఆది వారం కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ సెమినార్ హాలులో మెట్టు రవి అధ్యక్షతన సిఐటియు రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతులలో లేబర్ కోడ్స్ కార్మికుల పై ప్రభావం అనే అంశంపై వి ఎస్ రావు మాట్లాడుతూ కార్మిక కోడ్ ల వలన దేశంలోని కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధంగా ఈ కోడ్ లలో ఉందని దీనికి వ్యతిరేకంగా మేడే పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు ఉద్యోగులు కార్మికులు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మే ఒకటి నుండి వారం రోజులపాటు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిస్తూ కార్మికులను ఐక్యం చేస్తూ మేడే ను జరపాలని ఆయన పిలుపుని చ్చారు.నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ప్రజల ఆస్తులను ప్రైవేటుపరం చేయరాదని భారత రాజ్యాం గాన్ని కాపాడుకోవాలని రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలన్న లక్ష్యంతో 139 వ మే డే ను కార్మిక వర్గం జరుపుకోవాలని ఆయన కోరారు.సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలకు ప్రతిఘటన పోరా టాలు క్రమంగా ఊపందుకుంటున్నాయని అన్నారు. ఉద్యోగ కార్మికులకు వారానికి ఐదు రోజులు 35 గంటలు పని ఉండాలని ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య (డబ్ల్యూ ఫ్ టీ యు) పిలుపు పై కార్మిక వర్గం పోరాడుతుందని , కాబట్టి ఎనిమిది గంటల పనిని ఏడు గంటలకు తగ్గించి ఆరు రోజుల పనిని ఐదు రోజులకు తగ్గించాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు.ఈ శిక్షణా తరగతులలో సిఐటియు జిల్లా నాయకులు బి. సంపత్ లతోపాటు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన కోడూరు శివకుమార్ గౌడ్

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామంలో పిట్టల నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆది వారం అదే గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు కోడూరు శివ కుమార్ గౌడ్ పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియ లకు గాను రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్ర మంలో మల్ల సిద్దిరాములు, యాట రామచంద్రయ్య, కురాం కన కయ్య, తేలు శ్రీనివాస్, ఇటికాల అభినయ్, పసుల రమేష్, పసుల కనకయ్య, పరుశరాములు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/మనోహరాబాద్:మనోహరాబాద్ మండలం కేంద్రం లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహిం చారు.మనోహరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 20062007 సంవత్సరముకు చెందిన పూర్వ విద్యా ర్థులు దండుపల్లిలోని శుభం గార్డెన్ లో 18 సంవత్సరాల తర్వాత ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు అందరు ఈ సమ్మే ళనం లో పాల్గొని, గతంలో చదువుకున్న విద్యార్థి వ్యవస్థ,వారి గత అనుభవలను ఒకరికి ఒకరు చెప్పుకోవడం జరిగింది. అలాగే స్నేహ మంటే ఆడుకోవడం కాదు.ఆదుకోవడం, వాడుకోవడం కాదు, వదులుకోక పోవడం అంటు ఒకరికి ఒకరు తన అనుభవాలను చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మృతి చెందినస్నేహితుని కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకు న్నారు. జగదేవ్‌పూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కుద్దుస్ అనే యువకుడు ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు, పూర్వ విద్యర్థులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి కుద్దుస్ కూతురు పేరున రూ. 50 వేలు బ్యాంకులో డిపాజిట్ చేశారు. డిపా జిట్ చేసిన బ్యాంకు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూమయ్య,ఆంజనేయులు, పర్శరాం, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, జలంధర్‌రెడ్డి, కరుణాకర్, నాగ రాజు,పప్పు,మల్లేశం,ప్రవీణ్,కరుణాకర్‌రెడ్డి,ఐలయ్య పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులతో వినోదంతో పాటు విజ్ఞానం పెరుగుతుంది

### ఎంఇఒ బచ్చలి సత్తయ్య

ప్రజాపక్షం/కొండపాక;సమ్మర్ క్యాంపులతో వినోదంతో పాటు విజ్ఞానం పెరుగుతుందని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠ శాలలో జరుగుతున్న సమ్మర్ క్యాంపును ఆదివారం పరిశీలించి, విద్యార్థులు నేర్చుకున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ క్యాంపుల వల్ల వినోదంతో పాటు విజ్ఞానం అందుతుందని సృజనాత్మకత పెంపొందుతుందని పేర్కొన్నాడు.ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు స్వేచ్ఛగా తమ భావాలను తమ ఇష్టాలను పంచుకునే అవ కాశం ఉంటుందన్నారు.ఆటలతోపాటు వివిధ అంశాలను సమ్మర్ క్యాంపులో అందిస్తున్న ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ రవి, ఉపా ధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి, విద్యార్థులు ఉన్నారు.

## ఏకలవ్య ఎరుకల మండల కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/మంగపేట: మంగపేట మండలం రమణక్క పేట గ్రామ పరిధిలో ఆదివారం రోజున ఏకలవ్య ఎరుకల ఐక్యవేదిక సంఘం ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు పాల కుర్తి సమ్మయ్య అధ్యక్షతన మంగపేట మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా సముద్రపు జగదీష్ ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ ఎన్నిక అనంతరం సభ అధ్యక్షుడు పాలకుర్తి సమయ్య మాట్లాడుతూ, స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడుస్తున్న ఎరుకల కులస్తుల స్థితిగతులు ఏ మాత్రం మారలేదు. ఏ పాలకుడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు మైనార్టీలో ఉన్న మనకు ఇన్ని సంఘాలు ఎందుకు అనే సదుద్దేశంతో అన్ని సంఘాలను ఏకం చేసి దగాపడ్డ ఎరుకల జాతి ప్రగతి పదంపై నడిపించేందుకు అందరం ఏకం కావాలి అని ఏక లవ్య ఎరుకల ఐక్యవేదికను మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘం అన్ని జిల్లాలలో విస్తరింప చేసి సంఘాలకు అతీతంగా ఉమ్మడిగా కార్యాచరణలు తీసుకొని ముందుకు పోవడం ఈ సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏక లవ్య ఎరుకల ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నికైన సముద్రపు జగదీష్ మాట్లాడుతూ, నాపై నమ్మ కంతో నాకు ఇంత గొప్ప బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు పాలకుర్తి సమ్మయ్యకి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను నా ఎరుకల జాతి ప్రగతి కోసం ఐక్యత కోసం ప్రతిక్షణం కృషి చేస్తానని అని అన్నారు. ఈ కార్యక్రమం తదుపరి మండల మహిళా సంఘాన్ని కూడా పాలకుర్తి సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసి వారికి సంఘం యొక్క విధివిధానాలను తెలియజే యడం జరిగింది. ఐక్యంగా పోరాడాలి ఐక్యంగా నిలవాలి ఐక్యంగా జీవించాలి ఐక్యంగా అభివృద్ధి సాధించాలి అని వారు అన్నారు. మండల అధ్యక్షురాలుగా అంగిడి నాగ లక్ష్మి ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా కోట లలిత ఎన్ని కయ్యారు. ఈ కార్యక్రమంలో మేడ సాయిలు అంగిడి వెంకన్న, అంగిడి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం వెలిశాల ప్రభుత్వ పాఠశాలలో 2009– 2010 సంవత్సర పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సమ్మేళనంలో చదువు నేర్పిన ఉపాధ్యాయులను తోటి విద్యార్థులను కలిసి వారి కష్టసుఖాలను పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పదో తరగతి పూర్తయి 15 సంవత్సరాలు గడిచిన విద్యార్థులు ఉపాధ్యాయులు అలనాటి జ్ఞాపకాలను నెమలి వేసుకోవడం జరిగిందన్నారు. గత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతూ పాడుతూ ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు. కుటుంబ సమస్యలు, ఉద్యోగాలు, బిజీబిజీగా జీవితంలో అందరూ ఒకే చోట కలవడంతో పండుగ వాతావరణం నెలకొంది. నాడు చదువు చెప్పిన గురువులకు శాలువాలతో సన్మానం చేసి మెమొంటో అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు అశోక్ కుమార్, సాంబలింగయ్య చారి, రేణుక, సుమలత, కుమార్, సంపత్ రావు, పూర్వ విద్యార్థులు నభి, అనిల్, నరేష్, కుమార్, రమేష్, స్రవంతి, అరుణ, శ్రావణి, సుప్రజ, రుక్సానా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో పంచాయతీ కార్మికుడు మృతి

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలోని వాగ్యానాయక్ తండ గ్రామపంచాయతీలో పని చేస్తున్న లావుడియా స్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. స్వామి మృతి పట్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి బీరేందర్, పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో మల్టీపర్పస్ వర్కర్ విధానము వలన అనేక పని ఒత్తిడి పెరిగి అన్ని పనులతో పాటు పారిశుధ్య పనులలో నిమగ్నమైన పంచాయతీ కార్మికులు అనేకమంది అనారోగ్యం చనిపోతున్నారని అందులో భాగంగానే ఈరోజు స్వామి చనిపోయాడని ప్రభుత్వం తక్షణమే లావుడియా స్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో దాదాపు ఇప్పటివరకు 200 మంది కార్మికులు మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల చనిపోయారని ఆయన గుర్తు చేశారు. అనేక ధర్నాలు, పోరాటాలు, నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదని ప్రతినిత్యం గ్రామలలో అనేక సేవలు చేస్తు గ్రామాలను సస్యశ్యామలంగా ఉంచుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేక కనీస వేతనాలు నోచుకోక అనారోగ్యం పాలై ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కనీస వేతన అమలు చేయాలని, పది లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని అమలు చేయాలని కోరుతూ రాష్ట్రంలో వివిధ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షులు ఈదునూరు సాయిలు, గజ్జల శివరాజు, మెరుగు మదార్,బిర్రురమేష్ ,చెరుకు ప్రభాకర్, ఇటిక్యాల సాంబరాజు, ఈదునూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఈబైక్ షోరూమ్ ప్రారంభం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఏకో పార్క్ ఎదురుగా పరమేశ్వరి మోటార్స్ ప్రశాంత్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఈ బైక్ షో రూమ్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఈ బైక్ షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణంలో ఇలాంటి షోరూములు ఎన్నో రావాలని, షోరూం యజమాని ప్రశాంత్ రెడ్డిని ఎమ్మెల్యే గండ్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, చల్లూరు మధు, బుర్ర కొమురయ్య,, అప్పం కిషన్, శిరుప అనిల్, ముంజాల రవీందర్, తోట రంజిత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో మహిళ మృతి

**ప్రజాపక్షం/కొండ-పాకః** ఆర్థిక ఇబ్బందులతో మన స్థాపం చెంది ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయిన సంఘటన కొనయిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కుకునూరుపల్లి మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన దున్నపోతుల కలవ్వ తన భర్తతో విడాకులు తీసుకొని, ఒంటరిగా నివాసం ఉంటుంది.మృతురాలికి ఒక కూతురు శిరీష ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది తన ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందినదని కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## అబిషేక్ సంకల్పం వెల కట్టలేనిది

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** సమాజంలో సేవ చేయడం కన్నా గొప్ప అనుభూతి ఏది లేదని,సేవ చేయడం ద్వారా మన మనస్సుకు ఆనందం,సంతృప్తి కలుగుతుందనీ,తెలంగాణ రాష్ట్ర నేత్ర,అవయవ,శరీర దాతల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ్రెడ్డి మల్లా రెడ్డి అన్నారు. అయిదు రోజుల క్రితం హన్మకొండ లో రోడ్ ప్రమాదంలో హసన్పర్తి మండలము కోమటి పల్లి గ్రామానికి చెందిన నమిండ్ల అబిషేక్ మరణించగా వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి వారి కుమారుని నుండి నేత్రలను అదే రోజు హైదరాబాద్ ఎల్ వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి కళ్ళని దానం చేశారు. వారి సంస్మరణ సభ వారి గృహం లో జరగగా నేత్ర శరీర అవయవ దాతల సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం అంద చేశారు పెండ్లి ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ అద్య క్షులు కోన్ రెడ్డి మల్లా రెడ్డి లు మాట్లాడుతూ సమాజ హితం కోసం,తమ తల్లి దండ్రులు కుటుంబ సభ్యులను ఒప్పించి,ఇద్దరి అంధుల చూపు కోసం అభిషేక్ నేత్రాలను దానం చేయించడం జరిగింది అని వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ప్రతి ఒక్కరూ సామాజిక స్ఫూర్తి తో తమ కండ్లను,అవయవాలను,శరీరాన్ని భావి తరాల వైద్యులను తయారు చేసేందుకు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి హన్మకొండ జిల్లా అధ్య క్షులు పరికి పండ్ల వేణు, ఉపేందర్, మునిగాల పద్మ, అభిషేక్ తల్లి దండ్రులు జోసెఫ్ అపర్ణ, బంధు మిత్రులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/తొర్రూరు:**మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు పెంట సుధాకర్ తండ్రి పెంట బిక్షం యాదవ్ ఇటీవల మృతి చెందారు. మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన బూరుగుల సైదులు రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు బాధిత కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోశ్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మొత్కూరి రవీంద్రాచారి, మంగళపల్లి రాంచంద్రయ్య, జినుగ సురేందర్‌రెడ్డి, ధరావత్ సోమన్న, తూనం శ్రావణ్‌కుమార్, గంజి ప్రసాద్‌రెడ్డి, గంజి దేవేందర్‌రెడ్డి, బాలకృష్ణ, వల్లపు మల్లయ్య, తండా రవి, కిషన్ యాదవ్, వెంకన్న, నాగిరెడ్డి, ప్రవీణ్, వీరన్న, కాసర్ల రంగయ్య, సాగర్, మురళి, రాములు, చంటి, సుధాకర్, వెంకటేశ్వర్లు, శోభ, యాకయ్య, మురళి, ఉర్మిళ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



## కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన ఆర్యవైశ్యులు




**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** పహల్గాం ఉగ్రమూకల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతి కోసం ఆర్యవైశ్యులు జఫర్‌గడ్‌లో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నుండి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీ గాంధీ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా మృతిచెందిన వారి ఆత్మశాంతి కోసం గాంధీ విగ్రహం వద్ద రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు అంచూరి యుగంధర్, ప్రతినిధులు దాంశెట్టి సోమన్న, అశోక్, గందె సోమన్న, బోనగిరి శ్రవణ్‌కుమార్, రాజ్‌కుమార్, సుధీర్, హరిశంకర్, రాజన్న, సంతోష్, శ్రీధర్, రాజు, రమేష్, ప్రశాంత్, శ్రీనివాస్, సంతోష్, సురేష్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:**ఆకలితో ఉన్నవారికి కడుపు నింపినట్లయితే సమాజం బాగుంటుందని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు అంచూరి యుగంధర్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 200మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు సోమేశ్వర్, అశోక్, శ్రవణ్ కుమార్, రమేష్, నాగరాజు, సీతారాములు, చల్మయ్య, హరి, శంకర్, మురళి, సుధీర్, చిన్న భద్రయ్య, రమేష్, ప్రశాంత్, సతీష్, కృష్ణ పాల్గొన్నారు.

## రెయిలింగ్‌కు ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** బైక్ అదుపుతప్పి కోమల్ల టోల్ ప్లాజా వద్ద రెయిలింగ్‌ను ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై ఎస్ఐ నరేష్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినపల్లి గామానికి చెందిన గంజులూరి ఉదయ్ అనే విద్యార్థి వరంగల్ నుండి టీఎస్ 08 హెచ్ఎన్ 8394 నెంబర్ గల తన బైక్‌పై హైధరాబాద్‌కు బయల్దేరిన క్రమంలో కోమల్ల టోల్ ప్లాజా వద్దకు రాగానే బైక్‌ను స్పీడ్‌గా నడుపుతూ మరో బైక్‌ను ఓవర్‌టెక్ చేస్తుండగా అతని బైక్ అదుపుతప్పి నేషనల్ హైవే పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీకొట్టింది. దీంతో అతని తలకు తీవ్రగాయాలు కావడంతో ఉదయ్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుని వివరాలు సేకరించారు. మృతుని బంధువులకు సమాచారం అందించిన పోలీసులు మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ యాదవ్ తెలిపారు.

## వ్యవసాయ సహకార సంఘం ర్యాలీ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**అంతర్జాతీయసహకార సంవత్సరాన్ని పురస్కరించుకుని 28వ తేదీన సహకార సంఘం ర్యాలీ నిర్వమిస్తున్నట్లు సహకార సంఘం సీఈఓ కుమ్మరి రాజబాబు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమౌతుందని తెలిపారు.రైతులు ప్రజలు అధిక సంఖలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రహదారులన్నీ గులాబీమయం.. పోటెత్తిన సైన్యం



**ప్రజాపక్షం/కాజీపేట:** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరుగుతున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బారీ బహిరంగ సభకు కాజీపేట మీదుగా అదివారం బారీగా తరలి వెళ్లిన శ్రేణులు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల నుంచి వచ్చే వాహనాలను కాజీపేట పట్టణం కడిపికొండ ఆర్ఓబి మీదుగా సభ ప్రాంగణానికి చేరుకునేందుకు వంతెన మీద బాహనాలు బారీగ రావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. బారీగా వచ్చే వాహనాలకు బీఆర్ఎస్ నేతలు నార్లగిరి రమేష్ జెండా ఊపి స్వాగతం తెలిపారు. వాహనాలు ర్యాలీగా సభస్థలికి తరలి వెళ్లారు. ఇతర జిల్లాల నుంచి వాహనాలలో వచ్చే ప్రజలకు కాజీపేట బాపూజీనగర్‌లోని సిద్ధు టెంట్ హౌజ్ బీఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రదాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో చల్లటి నీళ్లను ఉచితంగా అందిచారు. ఈ కార్యక్రమంలో శిరుమల్ల దశరథం, సుంచుకృష్ణ, పాలడుగుల శివకుమార్, దువ్వ కనుకరాజ్, తేలు సారంగపాణి, బస్వ యాదగిరి, అఫ్జల్, సుంచు అశోక్, గబ్బెట కరుణ్ సిద్ధు, మర్యాల కృష్ణ, సిరిపాక కుమార్,కుమ్మరి శ్రీనివాస్,కృష్ణకర్, రాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గజ్వేల్:** బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వరంగల్ సభకు గజ్వేల్ నియోజకవర్గం నుండి గులాబీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తూ ఉండడంతో ఆయన గౌరవం, ప్రతిష్ట, మరింత ఇనుమడింపజేస్తూ ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి చక్కటి ఏర్పాట్లు చేశారు. ముందుగా గజ్వేల్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి లు జెండా ఊపి వాహనాల కాన్వాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం నుండి 15 వేల మందిని టార్గెట్ గా పెట్టుకోగా, 30 వేల మందికి పైగా కేసిఆర్ సభకు తరలి వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీగా, తెలంగాణ తెచ్చిన పార్టీగా, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పార్టీగా ప్రజలు గుర్తించి కెసిఆర్ కు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. అయితే పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు గడుస్తున్న సందర్భంలో రజతోత్సవ సంబరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుండగా, రైతులు, యువత, కార్మికులు, మహిళల నుండి మంచి స్పందన వస్తున్నట్లు చెప్పారు. కాగా గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రతి బూత్ నుండి 100 మందికి తగ్గకుండా వరంగల్ సభకు తరలి మెల్లగా, గల్లి, వాడ, ఊరు, పట్టణం తేడా లేకుండా 30 వేల మందికి పైగా తరలి తరలివస్తుండడం పట్ల వారు పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ వెంకట్ గౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వూడెం కృష్ణారెడ్డి, గజ్వేల్ పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు చంద్ర మోహన్ రెడ్డి, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గూడూరు:**దారులన్నీ గులాబీమయం అయ్యాయి. ఆదివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం నుండి గులాబీ సైన్యం చలో వరంగల్ కు పోటెత్తారు గూడూరు మండల టీఆర్ఎస్ పార్టీ ఆధ్యక్షుడు వేం వెంకట కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 18 బస్సులు 15 డి సిఎం లు 25 బులోరా వాహనాల్లో సుమారు 2500



మంది తరలి వెళ్లినట్లు సమాచారం గూడూరు మండలం వ్యాప్తంగా 42 గ్రామపంచాయతీలో గులాబీ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లడంతో జాతీయ రహదారి ట్రాఫిక్ జాం ఏర్పడింది.అదేవిధంగా దామరవంచ ఉమ్మడి గ్రామం చాయతీలో మాజీ ఎంపీటీసీ స్వాతి రవి నాయక్ మాజీ వార్డ్ నెంబర్ గాదె వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తున సభకు బయలుదేరారు. మండు టెండను సైతం తెక్కచేయకుండా కెసిఆర్ చూసేందుకు గులాబీ సైన్యం తరలి పోతున్నారని వచ్చే ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈకార్యక్రమంలో మండల నాయకలు నూకల సురెందర్ నర్సింహ నాయక్ కోటి రవి కటార్ సింగ్ బోడ ఎల్లయ్య సపంగి రాములు వల్లెపు శ్రీనువాస్ తదితరులు పాల్గోన్నారు.




**ప్రజాపక్షం/ నర్సంపేట :** బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు వెళ్లే ముందు అమరవీరుల కు ఘనంగా నివాళులర్పించి, పార్టీ జెండాను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాయుడు రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట్ నారాయణలు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షుడు రాయిడి దుశాంత్ రెడ్డి, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరు లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్, నాగిశెట్టి ప్రసాద్, శివరాత్రి స్వామి, పుల్లూరు స్వామి, పెండెం వెంకటేశ్వర్లు, దేవోజు సదానందం, వార్డు అధ్యక్షుడు రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, ఐలోని శ్రీనివాస్, పెరమండ్ల రవి, ఆబోతు రాజు, సాలయ్య, బీరం నాగిరెడ్డి, బాబు, తోట సదానందం, రావుల సతీష్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్కే ఇర్ఫాన్, నాయిని వేణు, పైసా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/గణపురం:** బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. బుద్ధారం, చేల్పూర్, సీతారాంపురం అప్పయ్య పల్లి, కొండాపూర్, బసవరాజుపల్లి, నగరంపల్లి, గాంధీనగర్, మైలారం, బుర్రకాయల గూడెం,కర్కపల్లి. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండాలను గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమక్షంలో పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొలుసాని లక్ష్మీనరసింహారావు,మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, అప్పయ్య పల్లె మాజీ సర్పంచ్ ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధూకర్ లు మాట్లాడుతూ గులాబీ జెండా తెలంగాణ ప్రజలకు అండ అని అన్నారు. రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు.మాజీ ప్రజాప్రతినిధులు దాసరి రవీందర్ ఎండి.రజియా, పిన్నింటి శ్రీనివాసరావు, తెలంగాణ ఉద్యమ నాయకులు కోల రవీందర్, కేటీఆర్ యువసేన నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు, వీసం భరత్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల వెంకటేష్, భద్రయ్య, బొబ్బల సాంబయ్య, డాక్టర్ జన్నయ్య, మార్క సాయి,హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



**స్టేషన్ ఘన్‌పూర్:** నియోజకవర్గ కేంద్రం నుంచి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు ఎల్కతుర్తి సభ వెళ్లేందుకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద ఆయన జెండావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, నాయకులు, కార్యకర్తలు సభకు తరలివెళ్తున్నారని ఈ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీకి దడ పుట్టిస్తుదన్నారు. ఉదయం నుంచి వివిధ గ్రామాల నుంచి బస్సుల్లో, ఆటోల్లో, ట్రాలీల్లో సభ వద్దకు చేరేందుకు పోటీ పడి నాయకులు వెళ్లారు.



**ప్రజాపక్షం/నెక్కొండ:** హనుమకొండ జిల్లా ఎలకతుర్తి లొ జరిగే భారత రాష్ట్ర సమితి (తెలంగాణ రాష్ట్ర సమితి) రజితోత్సవ సభ ఆదివారం జరగనుండగా క్షేత్రస్థాయిలో ఆ పార్టీ నేతలు జన సమీకరణకు ఏర్పాటు చేస్తున్నారు. అయితే భానుడి భగభగకు ప్రజలు వస్తారో లేదో అని ఆందోళన ఒకపక్క వాళ్లకు మాదిలో ఆందోళనగా ఉంది. అయితే ఆదివారం ఉదయం విపరీతమైన వర్షం పడి ఒక్కసారి వాతావరణం లో మార్పువచ్చి చల్లగా ఉండడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వరుణ దేవుడు వాతావరణం మాకు సహక రిస్తున్నాయంటూ, తమ నేత పేరు, తమ పార్టీ పేరు చెబితే వరుడు, వాతావరణం, అక్కున చేర్చుకుంటున్నాయని ఆనందం చేశారు.



**ప్రజాపక్షం/నెక్కొండ:** ఆదివారం హనుమకొండ జిల్లా ఎలకతుర్తి లొ జరిగిన భారత రాష్ట్ర సమితి (తెలంగాణ రాష్ట్ర సమితి) బహిరంగ సభకు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీల నుండి వేలాదిమంది ప్రజలు తరలి వెళ్లారు .వీరందరూ మొదటగా తెలంగాణ తల్లి సెంటర్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలు వేసి జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ బయలుదేరారు .వీరి వాహనాలకు నియోజకవర్గ నాయకులు, ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, మారం రాము, మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, లు జెండా ఊపి ప్రారంభించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు కొణిజేటి బిక్షపతి,తాటి పెల్లి శివకుమార్, గరికపాటి కృష్ణారావు, కారింగుల సురేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**శివ్వంపేట :** వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ వజ్రోత్సవ కార్యక్రమానికి శివ్వంపేట మండలం నుంచి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. శివ్వంపేట మండలం నుంచి వేల సంఖ్యలో తరలివెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, ఆత్మకమిటి మాజీ ఛైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.





**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని 17 గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో కెసిఆర్ సభను విజయవంతం చేసేందుకు ఆదివారం వరంగల్ కు బయలుదేరారు.ముందుగా గ్రామంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని పార్టీ శ్రేణులతో కలిసి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ, తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ,తెలంగాణను సాధించిన పార్టీ, పదేండ్లు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీ, ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రమే ఎజెండాగా నిలిచి గెలిచిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భూపాలపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి జంగేడు,సెగ్గంపల్లి,రెడ్డి కాలనీ, అంబేద్కర్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ జెండాని ఎగురవేసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత ఎవరైతే మీకు పరిపాలన రాదు అని హేళన చేసిన వాళ్లచే ముక్కున వేలేసుకునేలా పరిపాలన చేసి చీకట్లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని వెలుగులోకి తీసుకొచ్చి పక్క రాష్ట్రాలకు ఆదర్శప్రాయమైన పరిపాలన చేసుకున్నామన్నారని అన్నారు. రాబోయే రోజులన్నీ టిఆర్ఎస్వేనని కార్యకర్తలు వరంగల్ ఎలుకతుర్తి లో జరిగే రజతోత్సవ సభకు తరలి వెళ్లాలని, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్.వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, జెడ్పి మాజీ వైస్ చైర్పర్సన్ కల్లెపు శోభ రఘుపతిరావు, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మాజీ కౌన్సిలర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు ఐక్యంగా ముందుకు సాగాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి దేశ ప్రజలందరు ఐక్యంగా ముందకు సాగాలని నర్సంపేట బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కంబంపాటి పుల్లారావు అన్నారు. నర్సంపేట పట్టణంలోని బిజెపి నాయకుల దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 121వ మంకీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ ఈ నెల చివరి ఆదివారం మాన్ కీ బాత్ కార్యక్రమ సందేశంలో భాగంగా ఈ దేశ పౌరులు ఐక్యంగా ఉంటే ఎలాంటి కార్యక్రమనైనా విజయవంతం చేయవచ్చని, ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి దేశ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ దేశం అభివృద్ధి చెందాలంటే యువత నైపుణ్యం నైపుణ్యాలతో ముందుకు సాగాలన్నారన్నారు. తన తల్లి జన్మదిన సందర్భంగా మోడీ వేల సంఖ్యలో చెట్లు నాటడం జరిగిందని,అదేవిధంగా దేశ ప్రజలందరూ ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, టౌన్ ఉపాధ్యక్షుడు శివాంజన్‌సింగ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కుంటుపడిన అభివృద్ధి.. ఆదాయం మందగమనం

## మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్ధిపేట ప్రతినిధి :** బిఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని..బిఆర్ఎస్ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని సాధించిన పార్టీ అని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రజలకు, బిఆర్ఎస్ కుటుంబసభ్యులకు, తెలంగాణ ఉద్యమ కారులకు, బిఆర్ఎస్ అభిమానులకు అందరికి హృదయపూర్వక బిఆర్ఎస్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ఆదాయం మందగించిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ సిద్ధిపేట అభివృద్ధి అడ్డుకుంటుందన్నరు. సిద్దిపేట అంటనే ఓర్వలేనిపరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు అమలు కోసం ప్రశ్నిస్తుమే ఉంటామని..మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీనే అని మాజీ మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. ఆదివారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పారీ ఆవిర్భావం దినోత్సవం పురస్కరించుకొని హౌజింగ్ బోర్డు కమాన్ వద్ద బిఆర్ఎస్ పార్టీ జెండాను మాజీ మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నేటితో 25వ వసంతంలోకి అడుగుపెడుతుందని.. ఈరోజు మన పార్టీ పుట్టినరోజు అన్నారు. సమైక్య పాలకుల అణచివేత నుండి స్వాతంత్ర్యం కల్పించిన పార్టీ అన్నారు. ఇదే సిద్ధిపేటలో 24 ఏండ్ల క్రితమే పుట్టిన ఈ పార్టీ తెలంగాణ కోసం పోరాటం చేసిందన్నారు. చావు నోట్లో తలపెట్టిన కెసిఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించటమే గాకుండ తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాలను పరిరక్షించినని బిఆర్ఎస్ అన్నారు. పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా నిలిపింది బిఆర్ఎస్ పార్టీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ లేకుండ తెలంగాణను ఊహించలేమని, అభివృద్ధిని ఊహించలేమని స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపపంచ మొత్తానికి చాటి చెప్పింది గులాబీ జెండా అన్నారు. గులాబీ జెండా పుట్టి రోజును రాష్ట్ర మంత ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా మాది ఎప్పుడు ప్రజలపక్షామే అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించినట్లు తెలిపారు. 200 రూపాయల నుండి 2వేల వరకు పింఛన్ పెంచినది బిఆర్ఎస్ అన్నారు. ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి అందించింది బిఆర్ఎస్ పార్టీ అన్నారు. రైతులకు రైతుబీమా, రైతు బంధు వంటి పథకాలను అందించింది బిఆర్ఎస్ అన్నారు. ఇంటింటికి తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించింది బిఆర్ఎస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు అమలు కోసం ప్రశ్నిస్తునే ఉంటామన్నారు.రుణమాఫీ ఎప్పుడు చేస్తావు, 15వేల రైతుబంధు ఎప్పుడు ఇస్తావని కాంగ్రెస్‌పై పోరాటం చేస్తూనే ఉంటావన్నారు. మహిళలకు 2500 ఇస్తామని అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ఇప్పటివరకు దాని ఊసే ఎత్తలేదన్నారు. 4వేల పింఛన్ లేదని, కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందిన విమర్శించారు. బిఆర్ఎస్ ఆవిర్భావ సభ కెసిఆర్ స్పీచ్ కోసం అన్ని వర్గాల ప్రజలు ఏంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు. ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభ కోసం ప్రజల పెద్దఎత్తున తరలివస్తున్నట్లు తెలిపారు. ఎడ్లబండిపైపాదయాత్రలు చేస్తూ సభా వేదిక వద్దకు చేరుకుంటున్నారన్నారు. కెసిఆర్ మాటలు విందామనే ఆసక్తితో ఉన్నారన్నారు. కాంగ్రెస్ సిద్ధిపేట అభివృద్ధిని అడ్డుకుంటుందని. సిద్ధిపేటలో పెట్టిన వెటర్నరీ కళాశాలను కొడంగల్‌కు తరలించుకపోయారన్నారు. శిల్పారామం పనులు పెండింగ్‌లో పెట్టారని, ఎస్సీ గురుకుల పాఠశాల 30 కోట్లతో భవనం మంజూరు చేస్తే దాన్ని తరలించుకెళ్లారన్నారు. సిద్ధిపేటను అంటే ప్రభుత్వం ఓర్వలేని పరిస్థితి ఉందని, మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ అని అప్పుడు జరిగే అభివృద్ధిని ఎవ్వరు అడ్డుకోలేరన్నారు. ప్రభుత్వంలో మంత్రుల మధ్య ఎమ్మెల్యేల మధ్య సఖ్యత లేదన్నారు. గతి,శృతిలేని సంసారం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఎద్దేవా చేశారు. ఎవరు అవునన్నా..కాదన్నా.. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని,. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది బిఆర్ఎస్ పార్టీనే అన్నారు.

### రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు

బిఆర్ఎస్ రజతోత్సవ సభ వరంగల్ జిల్లా ఎల్కతుర్తికి సిద్దిపేట నియోజక వర్గం నుండి వేలాది మంది వాహనాల్లో బయలు దేరారు. మాజీ మంత్రి హరీష్‌రావు రంగధాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద పూలు చల్లి నివాళ్లు అర్పించారు. అక్కడ నుండి సిద్ధిపేట నియోజక వర్గం వేలాదిమంది బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఎల్కతుర్తికి తరలివెళ్లారు. సిద్ధిపేట అంత గులాభిమయంగా మార్చారు. సిద్దిపేట జిల్లా నేతలు ఎల్కతుర్తికి వాహనాల్లో వేళ్తున్న గ్రామ,గ్రామన ప్రజలు ఘన స్వాగతం పలికారు.

# వివాహిత అదృశ్యం..



**ప్రజాపక్షం/ శివ్వంపేట :** వివాహిత అదృశ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చండి గ్రామానికి చెందిన సందిగాని కళ్యాణి (26) గత ఆరేళ్ల కింద వివాహం జరిగింది. భార్యభర్తల మధ్య గొడవలు వచ్చి సంవత్సరం నుంచి తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఈ నెల 26ననింట్లోనుంచి బయటకు వెళ్లింది. దీంతో తెలిసిన వారివద్ద, బంధువుల వద్ద వెతికినా ఆచూకి లేకపోవడంతో కళ్యాణి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# 1న వాడవాడలో జెండాలు ఆవిష్కరించాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** మే 1వ తేదీన జరిగే మేడే కార్యక్రమాలను వాడ వాడలో జెండాలను ఆవిష్కరించి విజయవంతం చేయాలని సిపిఐ, ఏఐటియూసిలు నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బండి నర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్‌లు మాట్లాడుతూ ఎనిమిది గంటల పనిదినాల కోసం జరిగినే అనేక పోరాటాలు, వేలాది మంది కార్మికుల అమరత్వం ద్వారా ఏర్పడినదే మేడే అన్నారు. కానీ, దానికి భిన్నంగా నేటి కేంద్ర పాలకులు మరల పనిదినాలను 14 గంటలకు పెంచే పనిలో ఉందని, దానితో పాటుగా 44 కార్మిక చట్టాలను, 4గు కోడ్స్‌గా కుదించడం జరిగిందన్నారు. కనీస వేతనాల ఊసే లేదన్నారు. కానీ పాలకులు మాత్రం వారి యొక్క వేతనాలను వాటి ఇష్టం వచ్చినట్లు పెంచుకోవడానికి ఎలాంటి చట్టాలు అడ్డం రావడం లేదు కానీ కార్మికులకు వేతనాలు పెంచాలంటే అనేకమైన అడ్డంకులు సృష్టించడం వేతనాలు పెంచాలంటే అనేకమైన అడ్డంకులు సృష్టించడం పాలకుల పనైపోయిందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీం కోర్టు తీర్పును కూడా పాలకులు అమలు చేయడం లేదన్నారు. కనుక కార్మిక వర్గం మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆ స్ఫూర్తితో సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజద్ పాషా మాట్లాడుతూ రైతులు అంతా భూ భారతి చట్టాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే సబ్బండ వర్గాల ప్రజానీకం మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సివిల్ సప్లయి హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెల్దండి కొమురయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంజం కొమురయ్య, మెడికల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు శ్రీనివాస్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బుడిమె సదయ్య, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ కొయ్యడ లక్ష్మి, మట్టెవాడ పెద్ద రాజన్న, నటరాజ్, తదితరులున్నారు.

# ఆధ్యాత్మికతను విశ్వవ్యాప్తం చేస్తున్న రామరాజు

## వేద పండితులు శ్రీనివాసాచార్యులు



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన పెంపొందిస్తూ రామనామాన్ని రామరాజు విశ్వవ్యాప్తం చేస్తున్నట్లు శ్రీ వెంకటేశ్వర క్షేత్ర వేద పండితులు శేషం శ్రీనివాసాచార్యులు పేర్కొన్నారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం రామరాజును ఆయన ఘనంగా సత్కరించి మాట్లాడారు. రామకోటి భక్త సమాజం ఏర్పాటుతో ఆయన జీవితాన్ని శ్రీరామచంద్ర భగవానుడికి అంకితం చేయగా, రామ తాత్వాన్ని గుర్తుచేస్తూ సమాజంలోని మాలిన్యాన్ని తొలగించి మూడు దశాబ్దాలుగా రామకోటిని లిఖింపజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా శ్రీ భద్రాచల క్షేత్రానికి గోటి తలంబ్రాలు సిద్ధం చేయించి పంపించడం గొప్ప విషయం కాగా, గజ్వేల్ పట్టణంలోని శ్రీ సీతా రామ కళ్యాణ మహోత్సవానికి సైతం తలంబ్రాలను అందజేస్తుండడం ఆయన చేసుకున్న పూర్వజన్మ సుకృతమని ప్రశంసించారు. స్వర్గీయ బీటుకూరి రాఘవాచార్యుల ఆశీస్సులతో రామరాజు రామకోటి భక్త సమాజం సంస్థ ఏర్పాటుతో లక్షలాదిమంది భక్తులకు భాగస్వామ్యం కల్పిస్తూ మంచి పేరు తెచ్చినట్లు కొనియాడారు. కాగా భద్రాద్రి రామయ్య సంపూర్ణ ఆశీస్సులతో ఆలయ అధికారులు అందించిన ముత్యాల తలంబ్రాలు భక్తులకు అందజేసే కార్యక్రమం త్వరలోనే చేపట్టనున్నట్లు రామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు రామరాజు పేర్కొన్నారు.

# కోటగుళ్ళు దేవాలయానికి వెండి నందుల బహుకరణ



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రం లోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు దేవాలయానికి పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన ఓసి త్రీ లో సింగరేణి ఉద్యోగి గా పనిచేస్తున్న పున్నబోయిన కుమారస్వామి, లావణ్య, వేల్పుల గట్టయ్య లక్ష్మి, ఆదిత్య, ప్రణవి, దంపతులు ఆదివారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని వెండినందులనుబహూకరించారు.రుద్రాభిషేకంఅనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వెండి నందులను బహూకరించినదంపతులకుకోటగుళ్లు పరిరక్షణ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

# కార్మికుల ఐక్యత చాటుదాం

**ప్రజాపక్షం/నర్సంపేట:** పాలకులు ప్రేరేపిస్తున్న కుల మత తత్వాలు వ్యతిరేకంగా కార్మికులంతా పోరాడుదామని ఎఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాషుక్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ కార్మికులతో ఆయన మాట్లాడుతూ ఎంతో మంది కార్మికులు అమరత్వం పొంది సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న కార్మిక వర్గం మే1న 139 వ మే డే ను ఘనంగా జరుపుకొని కార్మిక ఐక్యతను చాటి చెప్పాలన్నారు.

# అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తుల నివాళులు

**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** ఏప్రిల్ 22న కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 28 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ అమానుష దాడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలాన్ని రేపింది. ఈ దారుణ ఘటనను నిరసిస్తూ, ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేస్తూ, వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ సమగ్రతను భగ్నం చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. ఒకవైపు మన సైనిక బలగాలు దేశ రక్షణ కోసం నిత్యం అపార త్యాగాలు చేస్తుంటే, అశాంతి కలిగించడమే లక్ష్యంగా ఉగ్రవాదులు అమాయకులపై దాడులకు పాల్పడుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా కుల, మతాలకతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక్కటై, జాతీయ ఐక్యతను ప్రతిబింబించాలన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపడానికి మరింత కఠినమైన



చట్టాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న అరాచకులపై కేంద్రం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు.

## గోదావరిఖనిలో గులాబీ జెండా పండుగ

**ప్రజాపక్షం/గోదావరిఖని :** తెలంగాణ బిడ్డలను కడుపులో పెట్టుకుని కాపాడింది తొలి సీఎం కేసీఆర్ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖనిలో బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను చందర్ ఎగురవేశారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించింది గులాబీ జెండా అన్నారు. కుంభమేళా తరహాలో కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సభను నిర్వహిస్తున్నామన్నారు. రామగుండం నియోజకవర్గం నుంచి 5 వేల మంది గులాబీ సైనికులు బయలుదేరి వెళ్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ సాధించిన పద్దెళ్ల ప్రగతి తిరిగి వెనక్కి వెళ్లిందని, ప్రజలు మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పిటి.స్వామి, కౌశిక హరి, పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, చెలకలపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, నూనె శరత్‌కుమార్, ఇరుగురాళ్ల శ్రావణ్, చింటూ, బచ్చాల రాములు, వెంకటేష్, కర్రి ఓదేలు పాల్గొన్నారు.

## పహల్గామ్ మృతులకు ఘన నివాళులు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్2లో కాశ్మీర్ పహెల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరులకు ఆదివారం ఘన నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటన మరోసారి పునరావృతం కాకుండా చూడాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. ఆర్జీ1 ఏరియా పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు కొవ్వొత్తులతో తమ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీవో దేవాచారి, సంక్షేమాధికారి ఫిరోజ్‌ఖాన్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక ప్రాంతంలో హిందూ పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి మారణ హోమం సృష్టించడం హేయమైన చర్య అని రేగుంట విశ్వబ్రహ్మణ సంఘ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఉగ్రవాదుల దాడిలో మరణించిన మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నిరసన తెలిపారు. ఉగ్రవాదులను అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలకు భారతీయులందరూ సంపూర్ణ మద్దతుగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సదానందం, శ్రీనివాస్, లక్ష్మణ్, నర్సయ్య, రాజేష్, పవన్, సాయి, కృష్ణ, రాజేష్, ప్రసాద్ ఉన్నారు.

## సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండలం లోని గుమ్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు సాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యులు దండె



లావణ్య ఆధ్వర్యంలో 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని తిలకించారు. సేవా సమితి బృందం చాలా అద్భుతంగా పారాయణం చేశారని ఆలయ కమిటీ అభినందించారు. మరోసారి సేవా సమితిని ఆహ్వానిస్తామని తప్పకుండా రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం షిర్డిసాయి భజన మండలి బృందం సంకీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, భజనమండలి సభ్యులు దండె లావణ్య, దూస లావణ్య, స్వతంత్ర భారతి, దండె జమున, రమాదేవి, కావ్య, బ్రాహ్మణపల్లి లత, వెంగళ భారతి, కొత్తపెల్లి మంజు, తిక్క అనురాధ, దండె లింగన్న, దూస రాము, పూదరి లస్మయ్య, రాములు, కొక్కుల మునీందర్, మంచికట్ల మల్లేశం, బత్తుల రవి, బ్రాహ్మణపల్లి నారాజు చారి తదితరులు పాల్గొన్నారు.

## 'యశోద'లో మహిళకు హై రిస్క్ కరోనరీ స్టెంటింగ్ విజయవంతం

**ప్రజాపక్షం/కరీంనగర్:** గుండెకు సంబంధించిన వ్యాధులకై ఒకప్పుడు అమెరికా వంటి విదేశాలకు వెళ్లి చికిత్స తీసుకునేవారని, ప్రస్తుత కాలంలో హైదరాబాదులోనే అధునాతన టెక్నాలజీని వినియోగించి రోగికి సులభతరం చేస్తున్నట్లు సోమాజిగూడ యశోద ఆసుపత్రికి చెందిన ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ ఎండి,డిఎం డాక్టర్ జగదీష్ మాదిరెడ్డి తెలిపారు. కరీంనగర్‌లోని యశోధ మెడికల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమాజిగూడలోని యశోధ ఆసుపత్రిలో కరీంనగర్‌కు చెందిన ఆడెపు విజయ అనే వృద్ధ మహిళకు హైరిస్క్ కరోనరీ స్టెంటింగ్ ప్రక్రియ విజయవతంగా జరిగిందని వివరించారు. గతంలో వృద్ధాప్యం, దీర్ఘకాలిక ఉపిరితిత్తుల వ్యాధి కారణంగా బైపాస్ సర్జరీకి అనర్హురాలిగా భావించబడిందని, రోగికి గుండెలో విస్తృతమైన కాల్సిఫైడ్ కరోనరీ ఆర్టరీ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ జరిగిందని తెలిపారు. గుండె రక్తనాళాల్లో పేరుకుపోయిన కాల్షియంను విచ్ఛిన్నం చేయడానికి ఆర్బిటల్ అథెరెక్టమీని ఉపయోగించామని తెలిపారు. స్టెంట్ పరిమాణాన్ని ఖచ్చితంగా నిర్ణయించడానికి, స్టెంట్ సరిగ్గా ఉంచబడిందో లేదో తనిఖీ చేయడానికి ఆప్టికల్ కోహెరెన్స్‌టోమోగ్రఫీ (ఓసిటి)ని ఉపయోగించామని పేర్కొన్నారు. కార్డియాలజీలో ఈ అధునాతన పరికరాలు, నూతన సాంకేతికత వల్లే ప్రక్రియ విజయవంతమైందని పేర్కొన్నారు. ముందస్తుగా గుర్తించి సరైన సమయంలో చికిత్స చేసుకుంటే శస్త్ర చికిత్సలను విజయవంతం చేయవచ్చన్నారు. ఆహారంలో నూనె పదార్థాలను తగ్గించి ప్రతిరోజు వ్యాయామం చేస్తుంటే ఇటువంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తపడొచ్చని సూచించారు. ప్రస్తుతం ఎటువంటి సమస్య లేకుండా ఉన్నారని, వైద్యం చేసిన డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో వైద్యులు, మెడికల్ సెంటర్ సిబ్బంది తదితరులున్నారు.

## సంఘటిత పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి:** గ్రామీణ తపాల ఉద్యోగులు సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ (ఏఐజిడిఎస్) యూనియన్ తెలంగాణ సర్కిల్ సెక్రటరీ బండి జయరాజ్ అన్నారు. గ్రామీణ తపాల ఉద్యో



గుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం ఏఐజిడిఎస్ అని పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్‌లో ఏఐజిడిఎస్ యూనియన్ ద్వైవార్షిక సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా హాజరై జయరాజ్ మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, రావాల్సిన సదుపాయాలపై ఎప్పటికప్పుడు అధికారులతో చర్చించడం జరుగుతున్నదని, ఇప్పటివరకు సాధించుకున్న హక్కులు సంఘ పోరాట ఫలితమేనని గుర్తు చేశారు. తమ ప్రభుత్వమని చెప్పుకుంటున్న ఆ సంఘం నేతలు గ్రామీణ తపాల ఉద్యోగులకు సివిల్ సర్వెంట్ హోదా కల్పిస్తే ఏ సంఘం ఉండదని, అందరూ అందులోనే చేరతామని తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉండి గ్రామీణ తపాల ఉద్యోగుల ఏ ఒక్క సమస్య పరిష్కరించకపోగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. వారి స్వలాభం కోసం తప్ప గ్రామీణ తపాల ఉద్యోగులకు న్యాయం చేయాలనే ఆలోచన లేనేలేదని ఆరోపించారు. ఈ విషయంలో గ్రామీణ తపాల ఉద్యోగులు ఆలోచించాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని కోరారు. తెలంగాణ సర్కిల్‌లోని అత్యధిక సభ్యులకు సభ్యత్వం ఇచ్చి కరీంనగర్ డివిజన్‌ను ముందంజలో ఉంచాలని సూచించారు. గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐజిడిఎస్ తెలంగాణ సర్కిల్ కోశాధికారి ఆంజనేయులు, వివిధ విభాగాల ముఖ్య నాయకులు రమేష్, రాంచంద్రం, దిలీప్ తదితరులున్నారు.

## సరస్వతి ఆలయానికి గడ్డి కట్టలు విరాళం

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయానికి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముస్కె వెంకటరెడ్డి 51 గడ్డి కట్టలను ఆలయానికి విరాళంగా అందజేశారు. జ్ఞాన సరస్వతి ఆలయంలో గత రెండు సంవత్సరాల కాలం నుంచి గోశాలను నిర్వహిస్తున్నారు. గోశాలలో గోమాతకు గడ్డి కట్టలు అందజేసి గోమాతపై ఉన్న మమకారాన్ని భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీబాష్యం నవీన్ కుమార్‌లు మాట్లాడుతూ గోమాతకు గ్రాసాన్ని అందించిన కుటుంబానికి అమ్మవారి కరుణ కటాక్షాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా గుమ్లాపూర్ మాజీ సర్పంచ్ ముస్కె వెంకటరెడ్డిని వారు ఆశీర్వదించారు. పలువురు దాతలు ముందుకు వచ్చి గోశాలకు గ్రాసాన్ని అందించాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు.

## రక్తదానం చేసిన బందారపు అజయ్ గౌడ్

**ప్రజాపక్షం/చొప్పదండి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చొప్పదండి నియోజకవర్గ యువజన విభాగం ఇంచార్జి బందారపు అజయ్ కుమార్ గౌడ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి అంటే తెలంగాణ ప్రజలకు ఇంటి పార్టీ లాగా భావిస్తారని, కచ్చితంగా భవిష్యత్తులో కెసిఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని తెలిపారు.

## ఇల్లందకుంటలో ఘనంగా ఎమ్మెస్సార్ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** కాంగ్రెస్ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షుడు ఎమ్మెస్సార్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి సేవలను స్మరించుకున్నారు. ఎమ్మెస్సార్ తన రాజకీయ జీవితంలో ఎన్నో గొప్ప విజయాలు సాధించారని, నీతి నిజాయితీతో ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో గూడెపు సారంగపాణి, ఉప్పు శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల రామకృష్ణ, కనుమల్ల సంపత్, గంగారపు మహేష్, కారింగుల రాజేందర్, అన్నం ప్రవీణ్, వంగ రామకృష్ణ, బుర్ర రమేష్, మీస రాజయ్య తదితరులున్నారు.

## మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/గంగాధర:** ప్రధాని నరేంద్రమోదీ ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మన్‌కీబాత్ ద్వారా దేశ ప్రజలతో నరేంద్ర మోదీ తన ఆలోచనలను పంచుకోవడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో దేశ భద్రత, అభివృద్ధి అంశాలపై ప్రధాని ప్రజలతో ముచ్చటించారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు రవీందర్ రెడ్డి, ఎట్టెపు కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస మండల ఉపాధ్యక్షులు ఒడ్నాల రాజు, బూత్ అధ్యక్షుడు బండ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ ఖనిలో బంద్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** కాశ్మీర్ పహేల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో వ్యాపార, వాణిజ్య సంస్థలు, దుకాణాలు స్వచ్ఛందంగా ఆదివారం బంద్ పాటించాయి. హిందూ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో వ్యాపారస్తులు, ప్రజలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తా వద్ద మానవహారం చేపట్టారు. అమాయక పర్యాటకులను కాల్చిచంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు మరోమారు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో దీటి బాలరాజు, బొంతల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పహల్గామ ఉగ్రదాడిపై బిజెపి నాయకుల క్యాండిల్ ర్యాలీ..

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని వట్టోలి గ్రామంలో పహల్గాం ఉగ్రదాడికి ఖండిస్తూ మండల బిజెపి అధ్యక్షుడు సాయన్న,గ్రామస్తులు యువకులు ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మశాంతి చేకూరాలని క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు అలాగే ఆసుపత్రిలో ఉన్న క్షతగాతులు త్వరగా కోలుకోవాలని భగవంతునికి ప్రార్థనలు చేశారు.చనిపోయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని మౌనం పాటించారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు : దిలావర్పూర్ ఎస్ఐ

**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** దిలావర్‌పూర్ మండలంలో మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని,ఇచ్చిన చట్టరీత్య నేరమని,కేసులు నమోదు చేయబడుతుందని దిలావర్పూర్ ఎస్ఐ లోక సందీప్ అన్నారు.ఆదివారం రోజున జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఆదేశాలతో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ పలువురు మైనర్లను అదుపులోకి తీసుకుని వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లకు వాహనాలిస్తే ఏదైనా జరగరానిది జరిగితే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు.

## వరంగల్ సభకు తరలిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు..

**ప్రజాపక్షం/సోన్ :** బి.ఆర్.ఎస్ పార్టీ 25 వసంతాల మహోత్సవానికి పురస్కరించుకొని వరంగల్లోని ఎల్కతుర్తిలో ఆదివారం జరిగే బి.ఆర్.ఎస్ పార్టీ సమావేశానికి మండలంలలోని న్యూ వెల్మల్ గ్రామంలో నుండి గులాబీ దళం నాయకులు బయలుదేరినారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అందని రైతుబంధు.. అయోమయంలో అన్నదాత

**ప్రజాపక్షం / ఆర్మూర్ :**మండలంలోని చేపూర్ (పల్లె) గ్రామానికి చెందిన నిరుపేద చిన్న సన్నకారు రైతు దేగొండ నరేష్‌కు పంటల సాగుకోసం ప్రభుత్వం ఇవ్వాల్సిన రైతు బంధు డబ్బులు ఇప్పటికి రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తనపేరుపై 34 గుంటల సాగు భూమి ఉంది. గత ప్రభుత్వ హయాంలో వానకాలం, యాసంగి పంటలకు ముందుగానే రైతు బంధు డబ్బులు బ్యాంకులో జమయ్యేవి. వాటితో ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేవాడు. ప్రభుత్వం ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకే ఇప్పటివరకు పంట సాయం అందించింది. ఇప్పటివరకు రైతు బంధు డబ్బులు రాకపోవడంతో అప్పుతెచ్చి ఎరువులు కొని పంటను సాగుచేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే తన 34 గుంటల భూమికి రైతుబంధు డబ్బులు అందించాలి. కెసిఆర్ ప్రభుత్వంలో ఎలాంటి సమస్య లేకుండా త న అకౌంట్‌లో డబ్బులు జమయ్యేవి. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బ్యాంకు చుట్టు చెప్పులు అరిగేలా తిరిగినా ప్రయోజనం లేకుండా పోయిందని రైతు వాపోతున్నాడు. ఈ ప్రజాపాలన ప్రభుత్వంలో ఇంతవరకు తన అకౌంట్‌లో డబ్బులు జమ కాలేవని సన్నకారు రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా లోపం ఎక్కడుందో గుర్తించి తన కు రైతుబంధు వర్తింపజేసేటట్టు అధికారులు, ప్రభుత్వం చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాడు.

# ఆర్మూర్ పట్టణంలో గులాబీ వాహనాల ర్యాలీ



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** సోమవారం నియోజకవర్గం నలుమూలల నుంచి బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు తమ తమ గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించిన తరువాత ఆర్మూర్ పట్టణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు, శ్రేణులు ఆర్మూర్ పట్టణంలో దాదాపు 400 పైగా వాహనాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్నవారంతా ఆర్మూర్ ప్రజల పంతం కాంగ్రెస్, బిజెపిల అంతం అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. తరువాత సామూహికంగా వరంగల్ వెళ్లారు. ఇదిలా ఉండగా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఆవిర్భావ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలతో సంతోషాన్ని పంచుకున్నారు. నాడు స్వరాష్ట్ర సాధనకు మనం ఉద్యమిస్తే ఇప్పుడు సాధించుకున్న స్వరాష్ట్రాన్ని కాంగ్రెస్ కబంద హస్తాల నుంచి రక్షించుకునే మరో ఉద్యమానికి వరంగల్ రజతోత్సవ సభ అంకురార్పణ చేస్తుందని, ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో అన్నారు. అనంతరంజీవన్‌రెడ్డి వరంగల్ బయల్దేరిన వాహన శ్రేణికి గులాబి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నేతలకు, వాహనాల డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. పార్టీ నాయకులతో కలిసి జీవన్‌రెడ్డి కూడా వరంగల్ బాటపట్టారు.

# వరంగల్ రజతోత్సవ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



**ప్రజాపక్షం/కాసిపేట :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరా రజతోత్సవ సభకు బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం నుంచి భారీగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెల్ది శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన పార్టీ జెండా ఎగరవేసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి పల్లె చంద్రయ్య మాట్లాడుతూ బెల్లంపల్లి మాజీ ఎంఎల్ఏ దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు కాసిపేట మండల నుండి సుమారు వెయ్యి మంది కార్యకర్తలు సభ విజయవంతం చేయడానికి వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దనపల్లి మాజీ ఎంపిటిసి కొండబత్తుల రాంచందర్, కుంట శేఖర్, శ్రీనివాస్, సోమగూడెం (కె) పార్టీ అధ్యక్షులు రమేష్, వినయ్, చింతల భీమయ్య, రెడ్డి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో చల్లటి అంబలి కేంద్రాలు



**ప్రజాపక్షం/మంచిర్యాల :**వేసవి తాపాన్ని తట్టుకునేందుకు మంచిర్యాల నియోజకవర్గంలో అంబలి పంపిణి కేంద్రాలు ప్రారంభమయ్యాయి. కీర్తిశేషులు కొక్కిరాల రఘుపతి రావు, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంఎల్ఏ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు చొరవతో ఈ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. మంచిర్యాల డిసిపి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు తనయుడు కొక్కిరాల ఉదయ్ చరణ్‌రావు పట్టణంలోని బస్టాండ్, మార్కెట్, ఐబి చౌరస్తాలో, నస్పూర్‌లోని సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ కాలనీలో ఈ కేంద్రాలను ప్రారంభించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఉచితంగా అంబలి అందించనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ ప్రయత్నాన్ని పలువురు అభినందించారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని తిలక్‌నగర్‌లో జరిగిన శ్రీ పోచమ్మ బోనాలు, అష్టాదశ వార్షికోత్సవ సంబరాల్లో మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల చరణ్ రావు పాల్గొన్నారు. అమ్మవారికి బోనం ఎత్తుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో తిలక్‌నగర్ సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కమీషన్లపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :కాంగ్రెస్ ప్రభుత్వానికి కమీషన్లపై ఉన్న శ్రద్ధ రైతుల మీదు లేదని వడ్ల కొనుగోలులో విఫలమైన కాంగ్రెస్ నాయకులు రాజీనామా చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యానారాయణ అన్నారు. రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిన పంటను పరిశీలించటానికి రైతులను పరామర్శించటానికి శ్రద్ధానంద్ గంజ్‌లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి గింజ కొంటామని గొప్పలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలమైందన్నారు. 15 రోజుల నుండి తెలంగాణలో అకాల వర్షాలకు రైతులు తాము పండించిన పంట నష్టపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమా కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. గన్నీ బ్యాగ్‌లా కొరత, హమాలీ కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రైస్‌మిల్లర్ల సమస్యల కొనుగోలు కేంద్రాలలోని పలు సమస్యలపై అదనపు కలెక్టర్‌తో చరవాణిలో మాట్లాడి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి శకుంతల, బీజేప నాయకులు కార్పోరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## 31 ఏళ్ల అపూర్వ కలయిక..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని బ్రహ్మపురి కాలనీలో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు 31 సంవత్సరాల తర్వాత ఆత్మీయంగా కలుసుకున్నారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని స్థానిక ఉత్సవ్ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని పాత స్నేహితులందరూ కలుసుకున్నారు.ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకుని తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందభాష్పాలతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.

## తల్లిదండ్రులు జాగ్రత్త..!

మైనర్ లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కెసులు...సిఐ గోవర్ధన్ రెడ్డి..



**ప్రజాపక్షం/సోన్ :** జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు సోన్ మండల కేంద్రంలో సీఐ గోవర్ధన్ రెడ్డి సిబ్బందితో కలిసి ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.వీరు మాట్లాడుతూ మైనర్ లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవన్నారు.సరైన పత్రాలు లేని పలు వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ప్రతి ఒక్కరూ వాహనాలకు నంబర్ ప్లేట్లు కనిపించే విధంగా పెట్టుకోవాలని,వాహనాలకు సంబంధించిన పత్రాలు ఉండాలని అన్నారు.

## రజతోత్సవ సభకు తరలిన బిఆర్ఎస్



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** బిఆర్ఎస్ పార్టీ పురుడు పోసుకుని 24 సంవత్సరాలు పూర్తిచేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కాగజ్‌నగర్ వ్యాప్తంగా గులాబి సైన్యం సందడి నెలకొంది. బిఆర్ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో ఆదివారం సిర్పూర్ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో పల్లెల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా సగౌరవంతో రెపరెపలాండి. అనంతరం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి చలో వరంగల్ కార్యక్రమానికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాసం నుంచి తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ అభినందనలు తెలిపారు. ఆర్మూర్‌లోని శ్రీభాషిత పాఠశాలలో 2023–2024 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్తులు ఈ సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్.భవేష్ రాజ్, జె.రిషిక్ 457/470, 466/470 ఎంపిసిలో, జె.రిషిత్ తేజ బైపిసిలో తేజ, 437/440 లను పాఠశాల కరస్పాండెంట్ సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ముగ్గురు విద్యార్థులు మా పాఠశాలలో నర్సరీ క్లాస్ నుంచి పదవ తరగతి వరకు చదివారు. వారు కష్టపడి చదివి జూనియర్ ఇంటర్‌లో మంచి మార్కులు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

